# 2. స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డు కొరకు ప్రభుత్వ విజన్ భాగస్వాములు మరియు సామాజిక చర్యలు

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అనేకం ఉన్నాయి. ఫలితాల సాఫల్యతలో తేడాలు ఉన్నాయి. సాధించాల్సింది చాలా వుంది. కార్యక్రమం శాఖీయ ఉద్దేశాలపై మాత్రమే దృష్టి పెట్టడానికి బదులుగా ఈ కార్యక్రమాలకు ప్రభావంతమైన గ్రామ అభిప్రాయం, ఉండాలనేది సాధారణ భావన అంతేకాక కార్యక్రమాల ఫలితాల సాధన తగ్గడానికి, అంతర్ శాఖీయ సమ్మేళనం, భాగస్వామ్యం, కార్యక్రమ నిర్వహణలేమి కారణమని తరచుగా పేర్కొనడం జరిగింది. సంబంధితుల సాధికారత భాగస్వామ్యం స్థానిక నాయకత్వం ద్వారా కొనసాగుతున్న కార్యక్రమాల ఫలితాలను గరిష్ట స్థాయిలో సాధించ వచ్చునని ప్రభుత్వం భావిస్తోంది.

ఉజ్వల, సంతోషకర సమాజ నిర్మాణానికి వనరులను సమర్ధవంతంగా వినియోగించడాన్ని మెరుగు పర్చడం సాధికారతగల స్థానిక స్వపరిపాలన హామీ ఇచ్చిన ప్రాథమిక సదుపాయాలు పొందడం, బాధ్యతాయుత వ్యక్తులు, సామాజిక ప్రవర్తనపై స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ దిశగా స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డు కార్యక్రమాల పై దృష్టి పెడుతున్నది.

కేవలం స్మార్ట్ నగరాలు మాత్రమే కాదు స్మార్ట్ పట్టణాలు, స్మార్ట్ గ్రామాలను కూడా తయారు చేసి తద్వారా స్మార్ట్ నిర్ణయాలు తీసుకుంటూ స్మార్ట్ సిబ్బంది సహాయంతో స్మార్ట్ టెక్నాలజీని ఉపయోగిస్తూ స్మార్ట్ రాష్ట్రాన్ని రూపొందించాలనేది నా విజన్ అని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు పేర్కొంటున్నారు.

స్మార్ట్ విలేజ్‌లను నిర్మించాలనే ప్రధాన మంత్రిగారి పిలుపుకు అనుగుణంగా సమాజంలోని బడుగు, బలహీన వర్గాలపై ప్రత్యేక దృష్టితో ఏదేని గ్రామం/వార్డును భాగస్వాములుగా ఉండాలని, అభివృద్ధి ప్రక్రియకు చేయూతనిస్తూ పిల్లలు, మహిళలు, అన్ని సమాజాలలో నూతన శక్తి సామర్థ్యాలు కల్పించాలని చలనచిత్ర నటులు, డైరెక్టర్లు, నిర్మాతలు ఎన్ఆర్ఐలు, కార్పోరేట్ సంస్థలు, మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్ఏలు, జడ్పిటిసీలు, ఎంపిటిసీలు, మేయర్లు, ఎన్జీఓలు మున్నగువారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది.

రాష్ట్రంలోని అన్ని 12918 గ్రామపంచాయతీలు మరియు 3465 వార్డులకు అట్టి భాగస్వామ్యాలు కల్పించి మొత్తం రాష్ట్రాన్ని ''స్మార్ట్ ఆంధ్రప్రదేశ్'' గా మార్చాలనేది ఉద్దేశ్యం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రస్తుత మిషన్లు, గ్రిడ్లు, కార్యకలాపాలు, కార్యక్రమాలు, పథకాలు ఆధారంగా, స్మార్ట్ సేవల బట్వాడా చేయడం, స్మార్ట్ టెక్నాలజీలు, యంత్రాంగాలు, స్మార్ట్ సంస్థలు, స్మార్ట్ సర్వీసు, లభ్యంగా వున్న వనరుల గరిష్ట వినియోగం, సమీకరణాలకు తోడ్పడాలని ఈ విధానం ఉద్దేశిస్తున్నది తద్వారా, శీఘ్ర, మరింత సమ్మిళిత వృద్ధి సాధించవచ్చు.

'స్మార్ట్' భావనలో భవిష్యత్తు, ముందుచూపు, ఉత్తమ పద్ధతుల అభ్యాసన చేరివుంటుంది. ఇది ఒక వ్యక్తి, సమాజం, గ్రామపంచాయతి/వార్డు, నగరం, లేదా దేశం కావచ్చు. ఇది నిరంతర ప్రక్రియ. ఆధునిక పరిజ్ఞానంతో మెరుగైన పరికరాలతో ఉత్తమ ప్రక్రియలు చేపట్టవచ్చును స్మార్ట్‌గా ఉండడం అంటే ఆలోచనలను కార్యరూపంలోకి తెస్తూ తాజా విజ్ఞానాన్ని పొందడం, ఆలోచన కార్యరూపంలోకి వచ్చే వరకు దీని ఉద్దేశం నెరవేరదు.

## కార్యక్రమం నుండి ఆశించిన ఫలితాలు :

ఎ. ఉమ్మడి లక్ష్య అభివృద్ధి సాధనకు గ్రామాలు, గ్రామపంచాయతీలు /వార్డులు సమిష్టి బాధ్యత తీసుకోవాలి.

బి. మార్గదర్శకానికి నవీకరణాలు ప్రదర్శనలకు భాగస్వామ్యాలు తాజా సాంకేతిక పరిజ్ఞానం, గ్రామ పంచాయతీ/ వార్డులలో భాగస్వామ్యం, సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి వీలు కల్పించి వేగిర పరచేందుకు వనరులు.

సి. సమాన ప్రవేశం, వినియోగ అర్హతలలో ప్రభావం మరియు సమర్థతకోసం కొనసాగుతున్న సేవలు పథకాలను పటిష్టపరిచే ప్రక్రియలను రూపొందించడం.

డి. గుర్తించిన అభివృద్ధి నిబద్దతలలో చెప్పుకోదగ్గ అభివృద్ధి.

## తప్పక కృషి చేయవలసిన అంశాలు:

స్మార్ట్ విలేజ్ - స్మార్ట్ వార్డు సమాజంలోని అన్ని వర్గాలలో సుస్థిర, సమ్మిళిత వృద్ధి చూపుతుంది. అత్యంత మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తుంది. దిగువ మానవ/సామాజిక/ఆర్థిక/ పర్యావరణం అభివృద్ధి, పరిపాలన సూచికలలో గ్రామం/వార్డు నైపుణ్యంతో ఉన్నప్పుడు ఇది సాధ్యమవుతుంది.

1. అందరికీ గృహ వసతి - మరుగుదొడ్లు, రక్షిత త్రాగునీరు, నిరంతర విద్యుత్ సదుపాయము.
2. ప్రతి కుటుంబానికి అనేక జీవనోపాధి అవకాశాలు మరియు/లేదా సూక్ష్మ సంస్థల సదుపాయము కల్పించుట.
3. స్వయం సహాయక సంఘ సభ్యులు మరియు యువకులకు నైపుణ్యంతో కూడిన శిక్షణ మరియు బ్యాంకు మరియు మార్కెటింగ్ అనుసంధానముతో కూడిన గ్రామీణ సూక్ష్మ సంస్థల అభివృద్ధి.
4. బహిరంగ మల విసర్జన లేకుండా చేయడం.
5. ఘన/ద్రవ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ ఉండడం.
6. ప్రసూతి మరణాలు మరియు పుట్టిన సంవత్సరములోపు శిశు మరణాలు లేకుండా చేయడం.
7. 100 శాతం సంస్థాగత ప్రసవాలు.
8. 12వ తరగతి వరకు బాలబాలికలు ఎవ్వరూ బడి మానివేయకుండా చూడడం.
9. అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రం, గ్రామ పంచాయితి భవనం/వార్డులో మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ అందుబాటులో ఉంచడం.
10. పౌష్టికాహారలోపాన్ని నివారించడం (9 సంవత్సరాలలోపు పిల్లలకు).
11. 18 సం॥ లలోపు ఆడపిల్లలకు వివాహాలు జరగకుండా చూడడం.
12. ప్రతిక్షేత్రానికి భూసార కార్డులు, సూక్ష్మ పోషకాలు, పశుగణం, చెట్లుతో కూడిన వైవిధ్య భరిత వికాశము.
13. ప్రతి గ్రామీణ కుటుంబానికి బ్యాంకు అకౌంట్/పిఎం జన్‌ధన్ బ్యాంకు అకౌంట్ ఉండడం.
14. గ్రామ పంచాయితి/వార్డుకు ప్రజాభాగస్వామ్యంతో రూపొందించిన బృహత్తర అభివృద్ధి ప్రణాళిక.
15. భౌగోళిక సరిహద్దులలో పచ్చని చెట్లు పెంచడం.
16. నీటి సంరక్షణ / నీటి నిల్వ కట్టడాలు కలగివుండడం.
17. గ్రామ సమాచార కేంద్రం, గ్రామ కంప్యూటరు ల్యాబ్, మీ-సేవ కేంద్రం ఉండడం.
18. టెలికాం/ఇంటర్నెట్ అనుసంధానం ఉండడం.
19. 2/3 వంతు హాజరుతో సంవత్సరంలో 4 సార్లు గ్రామసభ/వార్డు సభ నిర్వహణ.
20. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఉండడం.

స్మార్ట్ విలేజ్/వార్డు హోదాను పొందేందుకు స్వయం సమృద్ధి కలిగి స్మార్ట్ సిబ్బంది మద్ధతుతో స్మార్ట్ టెక్నాలజి వినియోగిస్తూ నిర్ణయాలు తీసుకొనేందుకు వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా సమాజానికి సాధికారం ఇవ్వడమవుతుంది. ప్రక్రియ వేగవంతానికి వీలుగా నూతన ఆలోచనలు, టెక్నాలజీ, వనరులు, మంచి విధానాల సమాచార వ్యాప్తిని చేసేలా భాగస్వాములను ప్రోత్సహించాలి. చివరి మైలు వరకు చేరి బడుగు, బలహీన వర్గాలకు అందేలా సమాజం సర్వీసు ప్రొవైడర్ల మధ్య ఎంపిక కాబడిన భాగస్వాములు అనుసంధానంగా ఉంటారు.

ఐదు సంవత్సరాలలో మూలాధారం, ఆమోదిత మైలు రాళ్లకుగాను పై జాబితాలోని సూచికలపై స్మార్ట్ విలేజ్/వార్డు సాఫల్యతను మదింపు చేయడమవుతుంది. సాఫల్యతను మదింపుచేసి వ్యత్యాసాలు గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలు/వ్యూహాలు సవరించి భాగస్వాములు, సర్వీసు ప్రొవైడర్ల మద్ధతుతో వార్షికంగా సామాజిక ఆడిట్‌ను నిర్వహించడమవుతుంది. ఏదేని గ్రామం/వార్డు కీలక సూచికలను సాధించినట్లయితే, "స్మార్ట్‌విలేజ్/వార్డు"గా స్వయంగా ప్రకటించుకోవాలి. గ్రామ పంచాయతీ/వార్డు కార్యాలయంలోని బహిరంగ/ప్రవేశ ప్రదేశంలో నెలకొల్పిన గ్రామ/వార్డు సమాచార బోర్డుపై ప్రదర్శించాలి.

## అనుసరించు విధానాలు ( అప్రోచ్‌లు):

స్మార్ట్ విలేజ్/వార్డు కార్యక్రమం తన ఉద్దేశాలు సాధనకు దిగువ విధానాన్ని అనుసరించాలి.

1. భాగస్వామ్య స్థానిక స్థాయి అభివృద్ధికోసం సమాజాన్ని సమీకరించడం, నియమించడం.
2. ప్రజల కాంక్షలు, స్థానిక సామర్థ్యాన్నిబట్టి సమగ్రాభివృద్ధి సాధనకు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రయివేటు, స్వచ్ఛంద కార్యకలాపాలను కలపడం.
3. ఈ కార్యంక్రమములో చేరాలనుకునే భాగస్వాముల నాయకత్వాన్ని, సామర్థ్యాన్ని, నిబద్ధతను, శక్తిని అంచనావేయడం.
4. స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, విద్య, పరిశోధన సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకోవడం.
5. జీవన వలయ పద్ధతిపై శ్రద్ధచూపడం మరియు లింగ సమానత్వంపై అవగాహణ కల్పించడము.
6. ఫలితాలు, సుస్థిరతపై దృష్టి పెట్టడం
7. స్థానిక సంప్రదాయం మరియు గ్రామ వారసత్వాన్ని కాపాడడం.
8. అన్నింటికిమించి స్వయం అభివృద్ధికోసం భాగస్వాములతో జిపి/వార్డు భాగస్వామ్య విధానం.

## స్మార్ట్ విలేజ్/వార్డు కార్యక్రమంలో వ్యూహాలు

1. నాణ్యమైన సేవల డిమాండు, బట్వాడా, అందుబాటు, వినియోగానికి వ్యక్తిగత, బృంద, సంస్థాగత స్థాయిలో సామర్థ్య అభివృద్ధి, సాధికారత తోడ్పడుతుంది. క్రమబద్ధ ప్రమాణాలు, తేడాలను గుర్తించడం, డేటా విశ్లేషణ, పర్యవేక్షణను మెరుగుపరచడం, సాంకేతిక పారిశ్రామిక నైపుణ్యాలు పెంచడం, గ్రామ/సమాజ అభివృద్ధికి అనువైన సామాజిక నిబంధనలు, ప్రవర్తనలను ప్రోత్సహించడం ఇందులో చేరివున్నాయి.

2. సామాజిక, ప్రవర్తన మార్పు: సమాజం, వ్యక్తిగత స్థాయిలో సామాజిక మరియు ప్రవర్తన మార్పుకు –

   - సానుకూల సామాజిక నిబంధనలను గుర్తించడం, ప్రోత్సహించడం, పటిష్టపరచడం ప్రభావవంతమైన అభివృద్ధికి ఆటంకాలను నివారించడం.
   - సామాజిక సేవల లభ్యత కోసం పెరుగుతున్న గిరాకి.
   - మానవహక్కుల సాధనకు సానుకూల ప్రవర్తన, విధానాల అభివృద్ధి.
   - గట్టి స్వరం మరింత ప్రభావం ఉండేందుకు బడుగు వర్గాలు, మహిళలు, పిల్లల హక్కులను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులకు సాధికారత.

3. క్రింది స్థాయి ప్రణాళిక సుపరిపాలన: గ్రామీణ, పట్టణ స్థానిక స్వపరిపాలన నుండి క్రిందిస్థాయి ప్రణాళికల ఆధారంగా జిల్లా, ఉపజిల్లా స్థాయిలో ఎన్నికైన ప్రభుత్వాలు వికేంద్రీకృత జిల్లా ప్రణాళిక రూపకల్పనకు మార్గదర్శకం చూపి పర్యవేక్షించాలని భారత రాజ్యాంగ 73వ, 74వ సవరణలు నిబంధిస్తున్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలకు జిల్లా కార్యక్రమ అమలు ప్రణాళికలు (పిఐపిలు) ఉన్నాయి. ప్రధాన కార్యక్రమాలకు ఇవి అంతిమ ప్రణాళిక, బడ్జెట్ సాధనంగా ఉంటాయి. పంచాయతీరాజ్ పట్టణ, స్థానిక సంస్థలలో వివిధ సూక్ష్మ ప్రణాళిక ప్రక్రియలు రూపొందించాలనేది ఉద్దేశం. దీనివల్ల రంగంవారీ ప్రణాళికలు, అలైన్‌మెంట్ మధ్య, ప్రాజెక్టు అమలు ప్రణాళికలు, వికేంద్రీకృత జిల్లా ప్రణాళికల మధ్య సమ్మేళనానికి వీలవుతుంది. ఇందు నిమిత్తం సంబంధిత సంస్థలను పటిష్టపరచాల్సి ఉంది. .

4. భాగస్వామ్యం, అనుబంధాలు: ఈ కార్యక్రమంలో విస్తృతంగా భాగస్వామ్యాలు (వ్రాత ఒప్పందం ద్వారా మరియు ఇందులో వనరుల మార్పు ఉండవచ్చు) సహకార సంబంధాలు (ప్రత్యేక ఒప్పందం ఆధారంగా మరియు వనరుల బదిలీ లేకుండా) ఉంటాయి. ఐదు అంశాలు – సామాజిక, మానవ, పర్యావరణం, ఆర్థిక, పరిపాలన క్రింద ఫలితాల సాధనకు మద్దతుగా భాగస్వాములు, వనరు సంస్థలు, పౌర సమాజ సంస్థలు, విద్యా వేత్తలు, మీడియా వంటి వాటిలో అట్టి భాగస్వామ్యాలు ఏర్పాటవుతాయి.

5. టెక్నాలజి, కమ్యూనికేషన్ & నవీకరణ: ''స్మార్ట్ విలేజ్/వార్డు'' హోదాను పొందేందుకు స్మార్ట్ టెక్నాలజీలు,

కమ్యూనికేషన్, నవీకరణాలను ఉపయోగిస్తూ స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా సమాజానికి అధికారమివ్వడమవుతుంది. కార్యక్రమ ఉద్దేశాలను తెలుసుకొని వాటి సాధనను వేగిరపరిచేందుకు నూతన ఆలోచనలు, టెక్నాలజీలు, వనరులు, ప్రపంచ స్థానిక ఉత్తమ విధానాల సమాచారం ప్రచారం చేయాలని భాగస్వాములను ప్రోత్సహించాలి.

6. ఉత్తమ విధానాలు & విజ్ఞాన నిర్వహణ: నవీకరణాలు, క్రొత్త ఆలోచనలు, స్వయం నిర్వహణ ఉత్తమ విధానాలను ప్రవేశపెట్టడం ఈ కార్యక్రమంలో కీలకాంశం అలాగే ముఖ్యమైన వ్యూహం, సమాజం, భాగస్వాములు, ప్రభుత్వం, ఇతర పాల్గొనేవారి సామర్ధ్యాలు, పద్ధతులను పటిష్టపరచడంపై కీలక కార్యక్రమ వ్యూహంగా విజ్ఞాన నిర్వహణ దృష్టి సారిస్తుంది. ఫలితంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా మదింపు చేయవచ్చు. విధాన రూపకల్పనకు, రెప్లికేషన్ లేదా పెరుగుదలకు ఇది గట్టి రుజువును రూపొందిస్తుంది. కార్యక్రమ ఫలితాల మూల్యాంకనంలో పాల్గొనే స్టేక్ హోల్డర్లందరు ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి.

7. సామాజిక సంరక్షణ మరియు సామాజిక సమ్మిళితం: బడుగు బలహీన వర్గాలలో అసమానతలు తొలగించి నూతన ప్రస్తుతమున్న సామాజిక రక్షణ కార్యక్రమాల ద్వారా వారికి సహాయ పడేందుకు సామాజిక సంరక్షణ మరియు సామాజిక సమ్మిళితం.

8. స్త్రీ, పురుషుల సమానత.

9. ప్రణాళిక, నిర్వహణలలో భాగస్వామ్యం, మెరుగైన నిర్వహణ.